**ఎంతమందినయినా చిత్తుగా కొట్టే హీరోను ఎన్నోసార్లు చూసి వుంటారు. ఎంతమందితోనయినా మెత్తగా దెబ్బలు తినే హీరోను చూశారా?**

శ్యామ్ థియేటరో ఏదో మాంఛి ఈస్టమన్ కలర్ క్రైమ్ థ్రిల్లర్ ఆడుతోందంటే రూముకి తాళం వేసి, మార్నింగ్ షోకి వెళ్ళాను. విసిగించి వదిలాడు హీరోగారు.

గులాబీరంగు పులుముకున్న అతగాడి చప్పిదవడలు. గంగడోలులా వ్రేల్లాడుతూన్న మెడ. బొజ్జకి పది అంగుళాల పైన గేదెని కట్టినట్లు లావుపాటి బెల్టు. పరికిణీ లాంటి ప్యాంటులతో అతగాడు ఒగుర్చుతూ, టీనేజ్డ్ హీరోయిన్ వెనక గెంతుతూంటే తిన్నదంతా ఒక్కసారిగా బయటకి వచ్చేస్తుందేమోనని అనుమాన మొచ్చింది నాకు.



# హీరో

తులసీ బాలకృష్ణ

షో వదలడానికింకా ముప్పావుగంటుందనగా బోరు భరించలేక విసురుగా వాకౌట్ చేశాను. మెడికల్ షాపులో నాలుగు తలనొప్పి మాత్రలు, రెండు వాంతిని కంట్రోలు చేసే మాత్రలు కొనుక్కుని రూము ముఖం పట్టాను. రూము పక్కనే వున్న ఇరానీ హోటల్లో దూరి. మొత్తం మాత్రలు వేరుశనగ పప్పులా పరపర నమిలేసి 'లంసా' చాయ్ కొట్టేసరికి పెదడు కుదుటపడి. శరీరం స్వాధీనం లోకి వచ్చింది.

రూము తాళం తీసి. లోపలకు నడిచి. మంచంమీద పడబోయి. క్రింద యేదో అలికిడి అయితే గబుక్కున వంగి. మంచం క్రింద చూసి ఉలిక్కిపడి. అదిరిపోయి. అవాక్కయి. కొయ్యయిపోయాను. అప్రయత్నంగానే చూపులు తెరచివున్న పెట్టి మీదకు, ప్రక్కనే కట్టివున్న మూట మీదకు మళ్ళాయి "తాబేలంత తాళంకప్ప వేసింది వేసినట్లుగానే వుండగా వీడు లోపలకెలా జొరపడాడా" అని ఆశ్చర్యపోయాను వాడు కదుల్తాన్నట్లు గమనించి. ఒక్కవుదుటున గుమ్మందగ్గరకు గెంతి, గుమ్మానికి అడ్డంగా నుంచున్నాను.

బెదురు చూపులు చూస్తూ దొంగగారు బయట కొచ్చాడు మంచం క్రింద నుంచి. ఆ పైన చేతులు శుభ్రంగా దులుపుకుని. జోడించి నమస్కరించాడు నాకు.

వాడ్ని ఆపాదమస్తకం చదివాను.

అడూ అదుపూ లేకుండా మఱ్ఱిచెట్టులా పెరిగిన జుట్టు, కొబ్బరి పుచ్చంత ముఖం. పెద్ద ముంజుల్లాంటి కళ్ళు. జీడి పిక్క అంత చిన్న చెవులు. కొంగముక్కు. నోరుని కప్పేసిన మీసాలు. వెదురు గడ లాంటి మెడ. తడకలాంటి ఛాతీ ....

"నన్నొగెయ్యండి బాబ్బాబ్.... ఇక జన్మలో యీ సాయలకు రాను.... మీ కాళ్ళట్టుకుంటా.... బాబ్బాబ్...."

ఇందాక చూసిన సిన్మాలో ముసలిహీరో ఇరవై సంవత్సరాల క్రితం సినిమాల్లో అందంగా యిచ్చిన ఫోజుని కాపీకొడుతూ నిలబడి. తీవ్రంగా వాడి కళ్ళలోకి చూస్తూ 'వదిలెయ్యాలేం' అన్నట్లుగా భావ ప్రకటన

చేస్తూ, భ్రుకుటిని ముడిచి వదుల్తూ, తలా డించాను.

"అయ బాబ్.... మీ కాళ్ళట్టుకుంటా నబ్బాయిగోరూ...."

కబడ్డీలో కూతకొచ్చినవాణ్ని చటుక్కున కాళ్ళు పట్టుకుని లాగేసినట్టు ఒక్కసారిగా వాడు నా కాళ్ళను చుట్టెయ్యడంతో బ్యాలెన్సు ఆపుకోలేక వెలకితులా పడ్డాను. తల నేలకు తగిలి, దిమ్మెక్కిపోయి. కళ్లు బైర్లు కమ్మాయి. కావాలనే నన్ను పడేసి. మీదపడి, పీక పిసికేసాడనుకున్నాను. కానీ వెర్రిపీనుగ - నేను పడడంతో మరింత భయపడిపోయి. చేతులు కట్టుకుని, వెనక్కి జరిగి నిల్చున్నాడు.

అలా పడుకుని వుండే వాడి కళ్ళల్లోకి చూశాను.

లేడిపిల్లలా వణికిపోతున్నాడు వాడు. మొగ్గలా ముడుచుకుపోతున్నాడు.

"సో-వాడివల్ల ఏం ప్రమాదం లేదన్న మాట" అని డిసైడ్ చేసుకుని, లేని వుత్సాహాన్ని తెచ్చుకుని, జిమ్నాస్టిక్స్ చేసే వాడిలాగ ఒక్క వుదుటున లేచినిలబడి "యూ స్కౌండ్రల్ - నిన్ను వదిలెయ్యడమా? ముక్క ముక్కలు చేస్తాను నిన్ను" అని అరిచాను.

వాడి కళ్ళమ్మట నీళ్ళు చిమ్మాయి.

"ముందిది చెప్పు. బయట వేసిన తాళం వేసినట్లే వుంది. లోపలికెలా వచ్చావు నువ్వు? నేను బయటకెళ్ళేటప్పుడే లోపల దాచావా నువ్వు? చూసుకోకుండా తాళం పెట్టేశానా నేను? మరి బయటకెలా వెళ్దాం అనుకున్నావు?" ఒక్కొక్క అడుగే మీదకు వేస్తూ, అరుస్తూ అడిగాను.

"నన్నేటడగొద్దు. తిండినేక ఈ దొంగ పని కొప్పుకున్నాను నన్నొగ్గెయ్యండి బాబ్బాబ్...." చిన్నపిల్లాడిలా ఏడ్వెయ్యసాగాడు.

నాలో వుత్సాహం పేట్రేగిపోయింది. వాడిమీద బాక్సింగు నేర్చుకోవాలని వుబలాటంగా వుంది లోలోన.

"ఈ దొంగతనంలో యింకా నీకు తోడెవరున్నారు చెప్పు. నాతో మజాకా అనుకున్నార్రా. ఫుట్‌బాలాడేస్తాను ఒక్కొక్క గాడిద కొడుకునీ" అంటూ ముందుకురికి, 'పెనాల్టీ కిక్' కొట్టే ఫోజులో కాలు వెనక్కి మడిచి, ముందుకువంగాను.

"ఆ కాలు కదిలిందా- నీ మెడకాయమీద తలకాయుండదు"

అదిరిపడి. వెనుతిరగడంలో ఒంటి కాలు కాస్తా మెలిపడి, క్రిందపడ్డాను. నెమ్మదిగా లేచి తలెత్తాను- పెద్ద పెద్ద కారు మేఘాలావున్న నలుగురు జెమాజెట్టీల్లాంటి మనుషులు. ఇందాక చూసిన సినిమాలో


# బోరాక్రీమ్




ఏంటిసెప్టిక్
పర్‌ఫ్యూమ్‌డ్ క్రీమ్

ఈ ఏంటిసెప్టిక్ లేపనము - ఉదయము, సాయంత్రం రాసుకొనిన ఎడల, మీ చర్మానికి పోషణ కల్గించి, మెత్తగా, మృదువుగా వుంచి, మచ్చలను మరియు అంటు రోగములను మటు మాయంచేస్తుంది. ఇది సువాసన, పూలవంటి తాజాదనాన్ని రోజంతా మీకు కల్గిస్తుంది.

ఫార్మా-మెడికొ (ఇండియా) ప్రై. లి. బొంబాయి-400060.

"వనితా జ్యోతి" చదవండి!

చిత్రకళ



స్థాపితం : 1957 ఫోన్ నం 846 18

మీరు మీ ఇంటియందుండే తపాలా పమలద్వారా చిత్రకళ నేర్చుకొని రెం సంవత్సరములలో ఉత్తమ చిత్రకారు కావచ్చును. యావద్భారత దేశమునుండి విదేశముల నుండియు అనేకమంది వి విద్యాలయములో విద్యార్థులుగా చేరి ఉత హంతో శిక్షణ పొందుచున్నారు.

మీరు కూడా ఈ సులభపద్ధతులతో చిత్రకళ నభ్యసించుటకు సమ్మతించుచున్నారా? వివరముల కొరకు తొమ్మిది పది పైసల స్టాంపులు పంపండి.




SANTHANU'S CHITRA VIDYALAYAM. (J)
179, Singanna Chetty St, Chintadripet, MADRAS-2.

